నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 343 | ఆదివారం, 10 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# తమిళనాడులో వీడని సస్పెన్స్!

చెన్నై : **వాస్తవ తెలంగాణ** తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్ వీడటం లేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలకు అనేక రూపాల్లో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలంటూ ఇప్పటికే రెండు సార్లు గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు.. లోక్‌భవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఇక శుక్రవారం సాయంత్రం టీవీకే అధినేత మూడోసారి గవర్నర్‌ను కలిశారు. తమకు 120 మంది సభ్యుల బలం ఉందని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు సమాచారం. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్.. విజయ్‌ని ఆహ్వానించారని వార్తలు వచ్చాయి. అలాగే సీఎంగా విజయ్ శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తారని కూడా విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే కొత్త ప్రభుత్వ ఏర్పాటు విషయంలో గవర్నర్ కార్యాలయం నుంచి మాత్రం ఎలాంటి ప్రకటనా వెలువడక పోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్టయ్యింది. ?విజయ్ టీవీకేకు అప్పటి వరకు మద్దతు ప్రకటించిన వీసీకే, ఐయూఎంఎల్‌ల తీరుతో ఈ ప్రతిష్టంభన నెలకొంది. వీసీకే అధికారికంగా మద్దతు లేఖను అందించలేదు. మధ్యాహ్నం వరకు.. టీవీకేకు మద్దతు ఇస్తామని ప్రకటించిన ఐయూఎంఎల్ సాయంత్రం వరకు తన మద్దతను ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఐయూఎంఎల్




ఒక ప్రకటనను సైతం విడుదల చేసింది. ఫలితగా టీవీకే బలం 116కు పడిపోయిన ట్టయ్యింది. అయితే ఈ కారణంగానే గవర్నర్ కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువ డలేదని తెలుస్తోంది. దీంతో తమిళ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

**టీవీకేకు మద్దతు లేఖ మెయిల్ చేసిన వీసీకే** అనిశ్చిత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీసీకే.. టీవీకేకు ఈమెయిల్ ద్వారా మద్దతు లేఖను పంపింది. ఈ విషయాన్ని వీసీకే ట్వీట్ ద్వారా తెలియజేసింది. కాగా వీసీకే, ఐయూఎంఎల్‌లకు ఇద్దరు చొప్పున ఎమ్మెల్యేలు ఉన్నారు.

**విజయ్ ప్రమాణస్వీకారంపై అనిశ్చితి** శుక్రవారం సాయంత్రం మారిన పరిస్థితుల నడుమ సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారంపై మేఘాలు కమ్ము కున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పటికీ విజయ్ టీవీకే పార్టీ మెజారిటీ మార్కుకు రెండు స్థానాల దూరంలో ఉండటంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఆటంకం ఏర్పడిందని రాజకీయ పరిశీలకులు వివరిస్తున్నారు.

**ఫలితాలు వెలువడినప్పటి నుంచి రాజకీయ అనిశ్చితి** ఈనెల 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి తమిళనాడులో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. మొత్తం 234 స్థానాలు కలిగి ఉన్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటు కోసం మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలను దక్కించుకోవాలి. అయితే ఫలితాల్లో ఏ ఒక్క పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోలేక పోయింది. విజయ్ టీవీకే 108 స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించి.. మ్యాజిక్ ఫిగర్‌కు 10 స్థానాల దూరంలో ఆగిపోయింది. డీఎంకే 59, ఏఐఏడీఎంకే 47 స్థానాలకు పరిమితమయ్యాయి. ఇక కాంగ్రెస్ ఐదు స్థానాలు, పీఎంకే నాలుగు, సీపీఐ(ఎం), సీపీఐ, ఐయూఎంఎల్, వీసీకే లు రెండు స్థానాల చొప్పున, బీజేపీ, డీఎండీకే, అమ్మ మక్కల్ మున్నేట్ర కజగంలు ఒక్క సీటు చొప్పున గెలుచుకున్నాయి.

**గవర్నర్‌ను ఇప్పటికే రెండు సార్లు కలిసిన విజయ్** ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అంతా భావించారు. కానీ ఇందుకు లోక్‌భవన్ బ్రేకులు వేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు అవకాశమివ్వాలంటూ టీవీకే అధినేత విజయ్ ఇప్పటికే బుధ, గురు వారాల్లో రెండు సార్లు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లీకర్‌ను కలిశారు. కానీ స్పష్టమైన మెజారిటీ 118 స్థానాలు లేవనే కారణంతో గవర్నర్ రెండు సార్లు కూడా విజయ్ ప్రతిపాదనను తిరస్కరించారు.

**డీఎంకే-అన్నాడీఎంకే కూటమి ప్రభుత్వంపై ఊహాగానాలు** ఒకానొక సమయంలో తమిళనాడులో బద్ధ శత్రువులైన డీఎంకే, అన్నాడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని కూడా వార్తలు వచ్చాయి. బీజేపీని దూరం పెడితే తాము బయటి నుంచి అన్నాడీఎంకేకు మద్దతు తెలుపుతామని కొందరు డీఎంకే నేతలు కూడా ప్రతిపాదించినట్టు కథనాలు వెలువడ్డాయి. ఈ కూటమి ఏర్పాటుపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నట్టు కూడా వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఈ వార్తలను డీఎంకే తోసిపుచ్చింది.

**విజయ్‌కి మద్దతు తెలుపుతున్న పార్టీలు** విజయ్ టీవీకేకు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, వీసీకేకు మద్దతు తెలిపాయి. మొదటగా మద్దతు తెలిపిన పార్టీ కాంగ్రెస్. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ పార్టీ టీవీకేకు మద్దతు తెలపడంతో బలం 113కు చేరింది. తాజాగా మిగిలిన పార్టీలు కూడా సపోర్ట్ ఇవ్వడంతో అది మ్యాజిక్ ఫిగర్‌ను చేరినట్టయ్యింది. డీఎంకేతో పొత్తుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు టీవీకే పార్టీకి మద్దతు ఇస్తోంది. కాగా కొత్తగా ఏర్పడనున్న విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో మద్దతు ఇస్తున్న పార్టీలకు కూడా క్యాబినెట్ బెర్త్‌లు దక్కనున్నట్టు తెలుస్తోంది. ఇందులో వామపక్ష?లకు రెండు, వీసికేకు ఒక స్థానం దక్కనున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# బ్లూకాలర్ జాబ్స్‌కే డిమాండ్

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** ప్రపంచవ్యాప్తంగా బ్లూ కలర్ జాబ్స్ కు డిమాండ్ పెరుగుతున్నదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. గతంలో వైట్ కాలర్ ఉద్యోగాల కోసం పోటీ ఉండేదనీ, ఇప్పుడు విదేశీ ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయన్నారు. దానికోసమే రాష్ట్రంలో ఉన్న ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు (ఏటీసీ)గా అభివృద్ధి చేశామన్నారు. శుక్రవారం నాంపల్లిలోని హజ్ హౌస్ నుంచి బయల్దేరుతున్న హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందారనీ, అలాంటి ఘటనలు హృదయాలను కలచివేస్తాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ ప్రమాదంలో మరణించిన ఒక్కో మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకున్నదని చెప్పారు. సంక్షేమంలో మైనారిటీల వాటాను వారికి అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో మైనార్టీల వాటాలు వారికే వందశాతం అందచేస్తున్నామన్నారు. విదేశీ విద్య విషయంలోనూ మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామన్నారు. హైదరాబాద్ లో చాలామంది మైనారిటీలు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారనీ, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న అన్ని ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి ఎలక్ట్రికల్ వెహికల్ ఆటోగా మార్చాలని నిర్ణయించామన్నారు. దీనివల్ల ఆటో డ్రైవర్లకు డబ్బులు ఆదా అవుతాయని చెప్పారు. 'సర్' పేరుతో తెలంగాణలో ఓట్లు



తొలగించాలని చూస్తున్నారనీ, ఇతర రాష్ట్రాల్లో జరిగినట్టు మన రాష్ట్రంలో జరగనివ్వద్దని అన్నారు. దీనికోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. ఇరాన్, ఇరాక్ యుద్ధంతో విమాన ఇంధన ఛార్జీలు పెరిగాయనీ, ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం హజ్ యాత్రీకుల ప్రయాణంపై అదనపు ఆర్థిక భారాలు మోపిందని గుర్తుచేశారు. అయితే ఆ భారాలు వారిపై పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించిందన్నారు. తమకు హిందూ ముస్లిం భేదాభిప్రాయం లేదనీ, ప్రజా సంక్ష?మంలో అందర్నీ సమానంగానే చూస్తామన్నారు. తమ నినాదం 'హిందూ ముస్లిం భాయీ భాయీ ' అనేనని స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనీ, దానికి ప్రజలంతా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్ష?మ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్, టీజీఎమ్ఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫహీముద్దీన్ ఖురేషి, హజ్ కమిటీ చైర్మె గులామ్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, టీజీఎమ్ఎఫ్‌సీ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిల్ హమద్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టిపై కాంగ్రెస్ డ్రామా

## కాళేశ్వరం పనులు ఆపేందుకే ఎత్తులు

ఒకరేమో బ్యారేజ్‌కు అనుమతి ఉందంటారు..

మరొకరేమో లేదంటారు


రేవంత్ ఏమో మహారాష్ట్రకు కిషన్ రెడ్డి లేఖ రాయాలంటారు

రేవంత్‌కు రాజకీయాలే ముఖ్యం..

రాష్ట్ర ప్రయోజనాలు మాత్రం శూన్యం

ప్రభుత్వ తీరుపై హరీష్ రావు గరం గరం

2



# తుమ్మిడిహెట్టి కట్టి తీరుతాం

**కాగజ్‌నగర్:వాస్తవ తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ను కట్టి తీరుతామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మిత స్థలాన్ని శుక్రవారం గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, సిర్పూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్‌బాబు, గడ్డం వినోద్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 150 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మిస్తేనే గ్రావిటీ ద్వారా రోజుకు రెండు టీఎంసీల చొప్పున 22 వేల క్యూసెక్కుల నీటిని తరలించొచ్చని చెప్పారు. ఈ బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణలోని 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు తీసుకోవాలని సూచించారు. 2008లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.35వేల కోట్లు కేటాయించి, అందులో రూ.13వేల కోట్లతో కాలువల నిర్మాణం చేపట్టిందని వివరించారు. మరో రూ.20 వేల కోట్లు వెచ్చిస్తే బరాజ్ నిర్మాణం పూర్తయ్యేదని, కానీ కేసీఆర్ సొంత లాభం కోసం దీన్ని ఇక్కడి నుంచి తరలించారని ఆరోపించారు.

**కాసుల కోసమే కాళేశ్వరానికి ప్రాజెక్టు తరలింపు : మంత్రి వివేక్** కాసుల కోసమే కేసీఆర్ ఈ ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించి ఈ ప్రాంత రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి వివేక్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూరు, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గ రైతుల కోసం ఈ ప్రాజెక్టు కట్టి తీరుతామని చెప్పారు. దీనికి ముందు బరాజ్ నిర్మాణ స్థలాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పరిశీలించారు. బరాజ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం గురించి ఇరిగేషన్ సీఈ సత్యరాజచంద్ర, ఈఈ ప్రభాకర్, డీఈలు వెంకటరమణ, తిరుపతి, భద్రయ్య ఆర్‌వి అసోసియేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధి ఎంవివి సారధి మంత్రులకు, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్పీ నికితాపంత్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

**నోరు మెదపని సిర్పూరు ఎమ్మెల్యే హరీష్‌బాబు** బరాజ్ ఎత్తు నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విషయంలో సిర్పూరు బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడాలని ఇద్దరు మంత్రులు కోరినా ఆయన నోరు మెదపలేదు. 150 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణం కోసం మహారాష్ట్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యతను తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకోవాలని, దీనిపై స్పందించాలని అక్కడే ఉన్న హరీష్‌బాబును పదే పదే కోరినా ఆయన మాట్లాడడానికి నిరాకరించారు.

# ఈ నెల 20 నాటికి అండమాన్‌కు 'నైరుతి'



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** ఈ నెల 20వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులను తాకొచ్చని ఐఎండీ అంచనా వేసింది. రెండవ వారం చివరకు దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాల ప్రవేశం జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది రుతుపవన సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇది దీర్ఘకాల సగటులో 92 శాతంగా ఉంటుందని ఐఎండీ ఇంతకు ముందటి అంచనాల్లో పేర్కొంది.

# తమిళనాడులో వీడని సస్పెన్స్!

(మొదటిపేజీ తరువాయి)

**బయటనుంచే మద్దతు : వామపక్షాలు**

చెన్నైలో సంయుక్త పత్రికా సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.వీరపాండ్యన్ మాట్లాడుతూ... టీవీకేకు మద్దతునివ్వాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. టీవీకే మంత్రివర్గంలో తాము చేరబోవడం లేదని తెలిపారు. బయటనుంచే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సంక్షోభ నివారణకు, గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని బీజేపీ ఆడుతున్న నాటకానికి తెరదించడానికే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. మతోన్మాద శక్తులను వ్యతిరేకిస్తూ, తమిళనాడు హక్కులను పరిరక్షిస్తూ సాగించే పోరాటాల్లో డీఎంకేతో కలిసి తాము ముందుకు సాగుతామని అన్నారు.

**కృతజ్ఞతలు తెలిపిన విజయ్**

వామపక్షాలు మద్దతు ప్రకటించిన వెంటనే విజయ్ సీపీఐ(ఎం), సీపీఐ కార్యాలయాలకు వెళ్లి ఆయా పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సవాళ్లతో కూడిన ఇటువంటి పరిస్థితుల్లో మద్దతు తెలియజేసినందుకు చాలా కృతజ్ఞుడిని అంటూ విజయ్ తెలిపారని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కె.బాలకృష్ణన్ చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మతోన్మాద శక్తులను అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారన్నారు. తమిళనాడులో సుస్థిరమైన, లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పాటు కోసమే టీవీకేకు మద్దతునిచ్చామని సీపీఐ తెలియజేసింది.

**గవర్నర్ తీరుపై విమర్శలు** తమిళనాడు రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా నిలిచిన టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఆహ్వానించకపోవడం రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీసింది. కేంద్రం.. గవర్నర్ పదవిని అడ్డం పెట్టుకొని మరోసారి అనైతిక రాజకీయాలకు తెర లేపిందనే విమర్శలను పలువురు రాజకీయ నాయకులు విమర్శించారు. విజయ్‌ని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

**గవర్నర్ తీరు రాజ్యాంగ విరుద్ధం ఆయన తీరును వ్యతిరేకిస్తున్నాం** విజయ్‌ని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి : సీపీఐ(ఎం) విజ్ఞప్తి తమిళనాడులో రాజకీయ అనిశ్చితి కొనసాగుతున్న తరుణంలో రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ తీరుపై సీపీఐ(ఎం) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకుండా జాప్యం చేస్తున్న తీరును విమర్శించింది. ఎలాంటి జాప్యం లేకుండా టీవీకే నేత విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి కోరారు. అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరించిన ఏకైక పార్టీ అయిన టీవీకేను.. మెజారిటీ నిరూపించుకోవడానికి ఆహ్వానించడంలో గవర్నర్ జాప్యం చేయడం సమర్థనీయం కాదనీ, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. రాజ్యాంగ సాంప్రదాయం ప్రకారం అతిపెద్ద పార్టీ నాయకుడితో ప్రమాణస్వీకారం చేయించి, ఆ తర్వాత సభలో మెజారిటీ నిరూపించుకోవడానికి తగిన సమయం ఇవ్వాలని చెప్పారు. 1996లో వాజ్‌పేయికి 13 రోజుల సమయం ఇచ్చారనీ, చివరికి ఆయన ప్రభుత్వం కూలిపోయిందని ఆయన గుర్తు చేశారు. గవర్నర్ తీరును తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు.

# అనారోగ్య బాధితుడికి అండగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎల్ ఓ సి చెక్కు అందజేత



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన మాల అబ్రహాం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చుల కారణంగా కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసి, సంబంధిత చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాల అబ్రహాం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




# తుమ్మిడి హట్టిపై కాంగ్రెస్ డ్రామా

## కాళేశ్వరం పనులు ఆపేందుకే ఎత్తులు

- ఒకరేమో బ్యారేజ్‌కు అనుమతి ఉందంటారు..
- మరొకరేమో లేదంటారు
- రేవంత్ ఏమో మహారాష్ట్రకు కిషన్ రెడ్డి లేఖ రాయాలంటారు
- రేవంత్‌కు రాజకీయాలే ముఖ్యం..
- రాష్ట్ర ప్రయోజనాలు మాత్రం శూన్యం
- ప్రభుత్వ తీరుపై హరీశ్ రావు గరం గరం

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ** సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ కట్టడానికి మహారాష్ట్రను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒప్పించాలని మొన్న సీఎం అంటారు. మరి 150 మీటర్లకు అప్పుడే అగ్రిమెంట్ జరిగిందని మంత్రి వివేక్ అంటున్నాడు కదా. అగ్రిమెంట్ జరిగి ఉంటే మళ్లీ మహారాష్ట్రను ఒప్పించడం ఎందుకు అని ప్రశ్నించారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ పేరిట ప్రభుత్వం మరో కొత్త నాటకానికి తెరతీసిందని హరీశ్ విమర్శించారు. కాళేశ్వరం పనులు ఆపేందుకే సర్కార్ ఈ ఎత్తులువేస్తోందనిఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో పక్క రాష్ట్రంలో వేరే ప్రభుత్వం ఉన్నప్పుడు వారితో చర్చించి, మెప్పించి మన ప్రయోజనాలు కాపాడుకోవాలి కానీ రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే తీరుతో కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తే మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని నిలదీశారు.

### పని తక్కువ.. హడావిడి ఎక్కువ

తుమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ తీరు చూస్తే పని తక్కువ.. హడావుడి ఎక్కువ అన్నట్టుందని వ్యాఖ్యానించారు. ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే 150 మీటర్లకు ఒప్పందం కుదిరిందని మంత్రి వివేక్ చెబుతున్నారని.. మరి అప్పుడే ఎందుకు ప్రాజెక్ట్ కట్టలేదని ప్రశ్నించారు. తమతో ఒప్పందం లేకుండా పని చేస్తే పనులు వృథా అవుతాయని కిరణ్ కుమార్ రెడ్డికి అప్పటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ లేఖ రాశారని గుర్తుచేశారు.

### కరువు కారు చీకటిలో వెలుగు దివ్వె కాళేశ్వరం

తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌కు ఇప్పటికే రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం చెబుతున్నారని అన్నారు. ఇది జలయజ్ఞం కాదు.. ధనయజ్ఞం అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఊసరవెల్లి లెక్క మాట మారుస్తున్నారని మండిపడ్డారు. 30 నెలల్లో మేడిగడ్డలో మూడు పిల్లర్లను మరమ్మతు చేయడం చేతకాలేదని విమర్శించారు. ఇప్పటికే మేడిగడ్డ వద్ద 6400 క్యూసెక్కుల నీళ్లు కిందకు వెళ్తున్నాయని చెప్పారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందో అని తుమ్మిడిహట్టి డ్రామా ఆడుతున్నారని హరీశ్ ఆరోపించారు. ఎల్ నినో కరువు వస్తుందని దేశం అంతా చెబుతోందని.. కరువు కారు చీకటిలో వెలుగు దివ్వె కాళేశ్వరం ప్రాజెక్ట్ అని అన్నారు. కాళేశ్వరాన్ని తక్కువ చేస్తే అక్కడ కొలువైన ముక్తేశ్వరుడు తగిన బుద్ధి చెబుతాడని హెచ్చరించారు. డ్రామాలు కట్టిపెట్టి మేడిగడ్డ మూడు పిల్లర్లు రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు.

### అడపిల్లల మిస్సింగ్ కేసుల్లో తెలంగాణ టాప్

దేశంలో అత్యధికంగా ఎస్సీ ఎస్టీ కేసులు, ఆడపిల్లల మిస్సింగ్ కేసులు తెలంగాణలో నమోదవుతున్నాయని కేంద్రం నివేదిక ఇచ్చిందన్నారు. ఒకప్పుడు లా అండ్ ఆర్డర్‌లో తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే అనేక సార్లు చెప్పిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో రాజకీయ వేధింపులకు పోలీసులను వాడుకుంటున్నారన్నారు. హోం మంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్ అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

### పొలిటికల్ స్కోరింగ్ ఫుల్.. స్టేట్ స్కోరింగ్ నిల్

తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ కడితే ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారని.. మరోవైపు తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్లకు లిఫ్ట్ ద్వారా నీళ్లు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారన్నారు. ఇంతకీ ఎవరు చెప్పింది కరెక్ట్ అని నిలదీశారు. తెలంగాణ మంత్రులు రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పొలిటికల్ స్కోరింగ్ తప్ప స్టేట్ స్కోరింగ్ లేదని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే మహారాష్ట్రకు తానే వెళ్లి మాట్లాడినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ల అయినా మహారాష్ట్రతో మాట్లాడటం లేదని అన్నారు. ఆనాడు కేంద్రంలో, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా తుమ్మిడిహట్టికి ఒప్పించలేదని హరీశ్ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోని రూ.17 వేల కోట్లు ఉన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్ రూ.40 వేల కోట్లకు చేరిందన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని ఆరోపించారు.

# బీజేపీ చలో పెరేడ్ గ్రౌండ్ భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి రండి...

-తెలంగాణకు వేల కోట్ల రూపాయల పనులు.
-తెలంగాణ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం..
దమ్మాయిగూడ బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్..








**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్ మాట్లాడుతూ ఈ నెల ఆదివారం 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడే భారీ భాహిరంగా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇది దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఘన విజయం సాధించామని, అదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని , తెలంగాణ అభివృద్ధి కావాలంటే బీజేపీ రావాలని అన్నారు.మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో లేకపోయినా రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి వస్తున్నారని చెప్పారు.మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గుచేటని, దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. తెలంగాణ రైల్వేలకు 95 వేల కోట్ల నిధులు, జాతీయ రహదారులకు వేల కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఇదే విధంగా కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేసి, చివరికి ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు.

# జన గణన ప్రక్రియ పై నాగారం లో డిసి వాణి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..


- పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బి అర్ ఎస్ అధ్యక్షుడు తేళ్ళ శ్రీధర్..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం శనివారం నాగారం డివిజన్ పరిధి మారుతి గార్డెన్స్ లో ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ జన గణన 2027 అవగాహన సదస్సులో పాల్గొన్న నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెల్ల శ్రీధర్ నాగారం రాంపల్లి ఆల్ కాలనీస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, ఆల్ కాలనీస్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రాజు, ఆల్ కాలనీస్ కమిటీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది వివిధ కాలనీలకి చెందిన కాలనీ ప్రెసిడెంట్లు మరియు జనరల్ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది. దేశ జనాభా ప్రాతిపదికన జన గణన ద్వారా దేశ ఆర్థిక స్వలంబనకు మార్గం సుగమం అవుతుంది.అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి అనుకూలిస్తుంది. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందుతాయి అని నాయకులు తెలిపారు.అలాగే ఈ సందర్భంగా వివిధ కాలనీ వాసులు తమ కాలనీలో ఉన్న సమస్యలు పై వినతి పత్రం డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి కి ఇవ్వడం జరిగింది. ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బి ఎల్ ఓ కు సహకరించి జన గణన ప్రక్రియ కు సహకరించాలి అని అన్నారు. నాగారం డివిజన్ లోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు.




# ఈ రోజు రాంపల్లి లోకరెంట్ కు అంతరాయం..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ రాంపల్లి 10.06.2026 ఆదివారం రోజున ఫీడర్లపై పి ఎం ఐ (పోస్ట్ మైల్డ్ మెయింటెనెన్స్) కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుంది. ఈ క్రింది కాలనీ లలో 1) చెర్లపల్లి 5 ఎస్ ఎస్ నుండి 11కెవి రాంపల్లి ఫీడర్‌పై ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు రాంపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, చెర్లపల్లి నుండి రాంపల్లి రోడ్, సాయి నగర్ కాలనీ, జ్యోతి కాలనీ, రఘువీర్ కాలనీలలో కరెంట్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.

# సామాజిక సమరసత శంకర్ పల్లి ఆధ్వర్యంలో 8 జంటల కు సామూహిక వివాహాలు...




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** సామాజిక సమరసత శంకర్ పల్లి వేదిక ఆధ్వర్యంలో అర్హులైన ఎనిమిది జంటలకు సామూహిక వివాహాలు జరిపిస్తున్నామని సామాజిక సమరసత శంకర్ పల్లి బృందం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సామూహిక వివాహాలు శంకర్ పల్లి బద్దం జ్యోతి రెడ్డి గార్డెన్స్ లో( బీడీఎల్ రోడ్) 13 మే ఉదయం 11 గంటల-16 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరుపేద జంటల వివాహ మహోత్సవానికి అందరూ హాజరుకావాలని వారు ప్రకటనలో కోరారు.

# శంకర్ పల్లి మోడల్ స్కూల్లో నిర్వహించాల్సిన సమ్మర్ క్యాంప్ రద్దు.. మండల ఎంఈఓ పి. రవీందర్ రావు..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** విద్యా వారోత్సవాలలో భాగంగా శంకర్ పల్లి మోడల్ స్కూల్లో ఈనెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపును రద్దు చేస్తున్నట్లు మండల విద్యాధికారి పి. రవీందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మోడల్ స్కూల్లో ఉన్నందున సమ్మర్ క్యాంపును రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మాత్రమే సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# హెచ్ఎంటి హిందూ దేవాలయంలో జరిగిన హనుమాన్ మహా పూజలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శనివారం హెచ్ఎంటి హిందూ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ మహా పూజ కార్యక్రమంలో పాల్గొని ఆ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ఆంజనేయ



స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు కృపా కటాక్షాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు..అనంతరం హనుమాన్ మహా పూజ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి నా స్వామి వారు తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదార స్వాములు దిలీప్ గౌడ్, నాగరాజు గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధర స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎండీ. జాకిర్ అహ్మద్ కుమారుని వివాహ వేడుక లో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి సబితా రెడ్డి..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మసీదు, దర్గా కమిటీ అధ్యక్షులు, ప్రముఖ ముస్లిం మతపెద్ద జాకీర్ అహ్మద్ కుమారుని వివాహ విందుకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బిఆర్ఎస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ విందులో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు సలీమ్ పాషా, శంకర్ పల్లి సొసైటి చైర్మన్ శశిధర్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ ఎంపీపీ ఎం. చిన్న నర్సింలు, తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆపు , కౌన్సిలర్ దండు రాజేశ్వర్, మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు విట్టలయ్య, మహేందర్ రెడ్డి, ఏజాస్, ఉపేందర్ రెడ్డి, ముంతాజ్, రఫీయొద్దీన్, బాబా, అహ్మద్ బేగ్, ముక్రమ్, వసియొద్దీన్ , తదితరులు హాజరయ్యారు.

# కార్మిక నాయకుడు రవి ని సన్మానించిన యూనియన్ నాయకులు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** హైదర్ నగర్ లో భవన నిర్మాణ కార్మికులు నూతన యూనియన్ ఏర్పడ్డ సందర్భంగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని అన్నారు. నిరంతరం కార్మికులు పక్షాన తాను ఉంటానని అన్నారు. సహకరిస్తున్న కార్మికులకు నాయకులకు ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు, అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు....

# కన్నుల పండుగగా వెంకులోని గుట్ట హేమాద్రి వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవం..

- అతిరథ మహారథులను సాధారంగా ఆహ్వానించినా కదండీ అంజిరెడ్డి..
- పట్టు వస్త్రాలు సమర్పించినా రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి...
- భక్త జన సమూహంగా మారినా రాంపల్లి దయారా..

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లిదాయరలో వైభవంగా హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరిగాయి. టిటిడి దేవస్థానం ప్రధాన అర్చకులు పూజ్యశ్రీ వేణుగోపాల దీక్షితులు చేతుల మీదుగా శ్రీవారి యంత్ర, విగ్రహా ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమనికి సీఎం రేవంత్ రెడ్డి తరపున సీఎం ముఖ్య సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, హిందు ధర్మ ప్రచారకులు స్వామి రాధా మనోహర్ దాస్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్ రావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్, ములుగు జిల్లాల డిసిసి కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,అశోక్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి సత్కరించి, శ్రీవారి చిత్ర పటాన్ని అందజేశారు.









# హేమాద్రి వేంకటేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వేం నరేందర్ రెడ్డి, .





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం బోగారం లో హేమగ్రి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కున శ్రీశైలం గౌడ్ ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,దేవాలయ చైర్మన్ కందడి హనుమంత్ రెడ్డి కందడి అంజి రెడ్డి ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ తో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాచుపల్లి పెద్ద చెరువులోకి మురుగు నీరు కలుస్తుండటంపై తీవ్ర ఆందోళన -- అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణని ప్రతినిధి దుర్గారావు...** బాచుపల్లి ప్రాంతంలోని సుమారు 50 ఎకరాల విస్తీర్ణం కలిగిన మంచినీరు గల పెద్ద చెరువులోకి మురుగు నీరు కలుస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సామాజిక కార్యకర్త ఆకలి సతీష్ తెలిపారు. 2024 సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు దాదాపు నాలుగు నుండి ఐదు సార్లు డ్రైనేజ్ లైన్ మాన్‌హోల్స్ పగిలిపోవడంతో భారీగా మురికినీరు చెరువులోకి చేరినట్లు ఆయన ఆరోపించారు.

ప్రతి సారి తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టడం వల్ల సమస్య మళ్లీ మళ్లీ పునరావృతమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు మంచినీటి చెరువుగా ఉన్న ఈ చెరువు ప్రస్తుతం మురుగు నీటి చెరువుగా మారుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

**దీని వలన:** చెరువు పర్యావరణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తోందని ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆకుల సతీష్ తెలిపారు. ఈ ఘటనలకు నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ మరియు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. పలు మార్లు సమస్య పునరావృతమైనప్పటికీ శాశ్వత పరిష్కారం చేపట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను ఉద్దేశించి వెంటనే క్రింది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు: డ్రైనేజ్ మాన్‌హోల్స్ మరియు పైపులైన్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి మురుగునీరు చెరువులోకి చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి చెరువు పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి ప్రజారోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ విషయంలో అధికారులు తక్షణమే స్పందించాలని ఆకుల సతీష్ కోరారు.

# క్రైస్తవులకు స్మశాన వాటిక సమస్య తీర్చాలని కోరిన క్రిస్టియన్ మైనారిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన లోనే క్రైస్తవ మతానికి అనేక సంక్షేమ పథకాలు ....కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారంలో సి ఒన్ చర్చి లో క్రిస్టియన్ మైనార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రివైవల్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రైస్తవ మతానికి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని అలాగే క్రైస్తవ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు మద్దతు తెలుపుతూ ఉందని అన్నారు. గతంలో అసెంబ్లీ, లోక్ సభ , మున్సిపల్, కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఎన్నికలలో క్రైస్తవ మతం కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి వారిని గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా క్రైస్తవ మతానికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రికి, బట్టి విక్రమార్క కి ప్రత్యేకతలు తెలిపారు. క్రైస్తవ మత విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్య బోధన అందిస్తున్నందుకు వారికి ఎప్పుడూ రుణపడి ఉంటామని, అలాగే ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు 20 లక్షల రూపాయలు కాలర్ షిప్ ద్వారా అందిస్తున్నారు, అలాగే చర్చి పునర్నిర్మాణ కొరకు నిధులను అందజేస్తున్నారని, క్రైస్తవ మత మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు అందిస్తున్నారని, క్రిస్మస్ వేడుకలు జరుపుకునేందుకు నిధులను అందజేస్తున్నారని, ప్రత్యేకంగా హెచ్ ఎం డి ఏ లో క్రైస్తవ స్మశాన వాటిక కొరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిపాలన లోనే మాకు స్మశానవాటికను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ గౌడి శేఖర్, బిషప్ శామ్యూల్, పాస్టర్ దయానిధి , రవికుమార్, అన్ని డివిజన్ల నుండి కాలనీల చర్చి పాస్టర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మరియు మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని సి.ఎం.సి అధికారులను ఆదేశించారు. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి గాంధీ నగర్ కాలనీ లో ఉన్న చెత్త మరియు మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త మరియు మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో , రోడ్లమీద , చెరువులలో వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. సి.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. భాస్కర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ మరియు సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి



**పటాన్‌చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్‌లో శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం తొలి వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం శ్రీ విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి , మాజీ కౌన్సిలర్లు, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు జగనాథ్ ,ఇతర నాయకులు, సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలం, భక్తి, బుద్ధికి ప్రతీక హనుమంతుడు : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** శనివారం 128 - చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన హనుమాన్ పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బలం, భక్తి, బుద్ధికి ప్రతీక హనుమంతుడు అని, పవనసుత హనుమాన్ స్వామి వారి కృపాకటాక్షలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకట్, దిలీప్, రాజు గౌడ్, నాయకులు వేణు యాదవ్, అరుణ్, కిషోర్ చారి, రాకేష్ జలిగాం తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ ఐకెపి సెంటర్లను పరిశీలించిన తాసిల్దార్ నామాల కిష్టయ్య



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 09** చౌటకూర్ మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం చౌటకూర్ తాసిల్దార్ నామాల కిష్టయ్య సుడిగాలి పర్యటన లో భాగంగా బద్రి గూడెం డీసీఎంఎస్ ఐకెపి డీసీఎంఎస్ మండలంలోని 12 కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు నీటి సమస్యలను వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు తార్పాన్స్ తూకం పరికరాలను నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎండ తీవ్రతను బట్టి జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ ఆంజనేయులు రైతులు బాలరాజు జైపాల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నుకలిసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా సెక్రటేరియట్ లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బండి రమేష్ ను కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనందుకు అభినందించారు. పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు కార్పొరేషన్ చైర్మన్ గా కమ్మ కులానికి తగిన రీతిలో సేవలు అందించాలని ప్రభుత్వ సహకారంతో కులంలోని పేదలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కు, మరియు మంత్రి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# గ్లోబల్ వార్!

## రష్యా, ఉక్రెయిన్ యుద్ధం తీవ్రరూపం


- రష్యాకు ఉత్తరకొరియా సాయం
- ఉక్రెయిన్‌పై యుద్ధానికి భారీగా ఆర్మీ దళాలు
- యుద్ధ రంగంలో చావు దెబ్బతీసిన ఉక్రెయిన్
- ఇప్పటికే 2300 మంది కొరియన్ సైనికులు హతం
- మూడు వేల మందికి పైగా గాయాలు..

### ఉత్తర కొరియా సైన్యం భారీ మూల్యం

రష్యాకు మద్దతుగా ఉక్రెయిన్ గడ్డపై పోరాడుతున్న ఉత్తర కొరియా సైన్యం భారీ మూల్యాన్ని చెల్లించుకుంటోంది. యుద్ధ రంగంలో ఇప్పటి వరకు కనీసం 2,300 మంది ఉత్తర కొరియా జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్యొంగ్యాంగ్‌లో నూతనంగా నిర్మించిన స్మారక చిహ్నాల వద్ద కిమ్ జొంగ్ ఉన్ నివాళులర్పించిన దృశ్యాలు ఈ మరణాలను ధృవీకరిస్తున్నాయి.



వేలాది మైళ్ల దూరంలో ఉన్న దేశాల మధ్య యుద్ధం కోసం ఉత్తర కొరియా తన సైనికులను పంపడం, అందులో ఇంత భారీ సంఖ్యలో మరణాలు సంభవించడం అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టిస్తోంది. ఈ తాజా పరిణామం ద్వారా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కేవలం రెండు దేశాల మధ్యే కాకుండా ఒక గ్లోబల్ వార్‌గా రూపుదాల్చుతోందని స్పష్టం అవుతోంది. కిమ్ జొంగ్ ఉన్ స్వయంగా స్మారకం వద్ద నివాళులర్పించడం, ఆ సైనికుల త్యాగాలను అధికారికంగా గుర్తించడాన్ని సూచిస్తోంది.



### ఉపగ్రహ చిత్రాల సాక్ష్యం బీబీసీ దర్యాప్తు

ఉత్తర కొరియా తన సైనిక నష్టాలను రహస్యంగా ఉంచడానికి ప్రయత్నించినప్పటికీ, సాంకేతికత ద్వారా అసలు నిజం బయటపడింది. రాజధాని ప్యొంగ్యాంగ్‌లో యుద్ధ వీరుల కోసం నిర్మించిన స్మారక చిహ్నం వద్ద పెరిగిన సమాధులు , కిమ్ నివాళులర్పించిన ఫొటోల ఆధారంగా బీబీసీ ఈ విశ్లేషణ చేసింది. యుద్ధ రంగంలో ఉన్న మొత్తం 11,000 మంది ఉత్తర కొరియా సైనికుల్లో దాదాపు 2,300 మంది (అంటే సుమారు 20% మంది) మరణించినట్లు అంచనా వేస్తున్నారు. అలాగే సుమారు మూడు వేలకు మందికి పైగా సైనికులు కూడా గాయపడారు.. వారందర్నీ యుద్ధ క్షేత్రం నుంచి తొలగించారు.. రష్యాలోనే వారికి చికిత్స అందిస్తున్నారు.

### రష్యా - ఉత్తర కొరియా మధ్య 'గివ్ అండ్ టేక్'

కిమ్ జొంగ్ ఉన్ తన సైనికులను మృత్యువులోకి నెట్టడం వెనుక బలమైన ఆర్థిక, సాంకేతిక కారణాలు ఉన్నాయి. సైనిక సహకారానికి బదులుగా మాస్కో నుంచి ఉత్తర కొరియాకు భారీగా నగదు, ఆహార ధాన్యాలు అందుతున్నాయి. తీవ్ర ఆహార సంక్షోభంలో ఉన్న ఆ దేశానికి ఇది ఊరటనిస్తోంది. క్షిపణి, అంతరిక్ష సాంకేతికతలో రష్యా నుంచి ఉత్తర కొరియాకు అత్యున్నత స్థాయి సాంకేతిక సహకారం అందుతోందని నిపుణులు చెబుతున్నారు.



### యుద్ధ రంగంలో ఉత్తర కొరియా పాత్ర

- ఈ సైనికులు ప్రధానంగా వ్యూహాత్మక ప్రాంతాల్లో రష్యాకు మద్దతుగా పనిచేస్తున్నారు. ఉక్రెయిన్ స్వాధీనం చేసుకున్న రష్యాలోని కుర్స్క్ ప్రాంతాన్ని తిరిగి దక్కించుకునేందుకు జరుగుతున్న పోరాటంలో ఉత్తర కొరియా సైనికులు కీలక పాత్ర పోషిస్తున్నారు.
- ఈ యుద్ధం ద్వారా ఉత్తర కొరియా సైన్యం ఆధునిక యుద్ధ తంత్రాలను, డ్రోన్ టెక్నాలజీని నేర్చుకుంటుందని, ఇది భవిష్యత్తులో ఆ దేశ సైనిక సామర్థ్యాన్ని పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.
- తమ దేశం కాని దేశంలో, వేరే దేశ ప్రయోజనాల కోసం ఉత్తర కొరియా సైనికులు బలికావడం మానవతావాదులను కలవరపెడుతోంది. కేవలం ఆహారం, డబ్బు ,సాంకేతికత కోసం ఇంత భారీ సంఖ్యలో యువ సైనికులను యుద్ధానికి పంపడం కిమ్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. ఈ పరిణామం రాబోయే రోజుల్లో కొరియా ద్వీపకల్పంలో కూడా ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని అంటున్నారు.

NATIONAL

# హద్దుమీరితే కటకటాల్లోకే!

## ఇన్‌స్టా మెసేజ్‌లపై నిఘా

- ఇన్‌స్టా ఖాతాదారులకు షాక్
- ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌కు స్వస్తి
- ఇక ప్రతి మెసేజ్‌పై సంస్థ కన్ను
- కొత్త రూల్‌తో ఖాతాదారుల్లో గుబులు
- ఇప్పటికే కోటికి పైగా ఖాతాల తొలగింపు

మీరు ఇన్‌స్టాగ్రామ్‌లో ఎవరికైనా మెసేజ్ చేస్తున్నారా? అయితే కాస్త జాగ్రత్త! ఇప్పటివరకు మీ మెసేజ్‌లు ప్రైవేట్‌గా ఉండేవని అనుకున్నారేమో, కానీ ఇకపై సీన్ మారుతోంది. మెటా సంస్థ తన ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్ విధానానికి స్వస్తి పలుకుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. మీరు పంపే ప్రతి మెసేజ్‌పై ఇప్పుడు నిఘా ఉంటుంది. పొరపాటున కూడా చట్టవిరుద్ధమైన పనులు చేస్తే ఆ మెసేజ్‌లే మిమ్మల్ని జైలు ఊచలు లెక్కపెట్టేలా చేస్తాయి.

వాస్తవ తెలంగాణ



### ఏమిటీ ఎన్‌క్రిప్షన్ కథ?

నిన్నటి వరకు ఇన్‌స్టాలో మనం పంపే మెసేజ్‌లు కేవలం పంపిన వారికి, అందుకున్న వారికి మాత్రమే కనిపించేవి. దీనినే 'ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్' అంటారు. అంటే మధ్యలో కంపెనీ కూడా మీ చాటింగ్‌ను చూడలేదు. కానీ, ఈ ఫీచర్‌ను అడ్డం పెట్టుకుని కొందరు అరాచకాలు సృష్టిస్తున్నారు. ఇక వేధింపులు, అసభ్యకర సందేశాలు పెరిగిపోవడంతో మెటా ఈ రక్షణ కవచాన్ని తొలగించాలని నిర్ణయించుకుంది.

### నిఘా ఎందుకు పెంచారు?

చాలామంది ఫేక్ అకౌంట్లతో ఇతరులను వేధించడం, అసభ్యకర ఫొటోలు పంపడం వంటివి చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలపై లైంగిక వేధింపులు, ఉగ్రవాద కార్యకలాపాలు, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధమైన పనులకు ఇన్‌స్టా వేదికగా మారుతోంది అనే వాదన వుంది. ఇక వీటిని అరికట్టాలంటే మెసేజ్‌లను మానిటర్ చేయడం తప్పనిసరని కంపెనీ భావించింది. అందుకే ఇకపై సెక్యూరిటీ పేరుతో మీ ప్రైవేట్ చాట్‌లను కంపెనీ స్కాన్ చేస్తుంది.

### పోలీసులకు సమాచారం

ఇక మీరు చేసే మెసేజ్‌లలో ఏదైనా అనుమానాస్పదంగా ఉన్నా లేదా హానికరం అని అనిపించినా, వెంటనే కంపెనీ ఆ సమాచారాన్ని దర్యాప్తు సంస్థలకు అందజేస్తుంది. ఉదాహరణకు, ఎవరైనా అమ్మాయిని వేధించినా లేదా సంఘవిద్రోహ చర్యలకు పాల్పడినా.. ఆ చాట్ హిస్టరీ మొత్తం పోలీసుల చేతికి వెళ్తుంది. అంటే ఒక్క తప్పుడు మెసేజ్ మీ కెరీర్‌ను నాశనం చేసి జైలుకు పంపగలదన్నమాట. ఇది ఇలా ఉంటే ఇన్ స్టా లో క్రియా శీలకంగా లేని, ఫేక్ ఖాతాలు గుర్తించిన కోటికి పైగా యూజర్లను తొలిగించింది.. ఇకపై ఇన్ స్టాలో ఆరు నెలలోపల ఒక్క పోస్ట్ కూడా లేకుంటే ఆటోమెటిక్ గా ఆ ఖాతా బ్లాక్ చేయనున్నట్లు సమాచారం.

# పైసలే.. ప్రసాదం!




**వాస్తవ తెలంగాణ** మన దేశంలో ఒక్కో ఆలయానికి ఒక్కో విశిష్టత ఉంటుంది. ప్రసాదం అంటే సాధారణంగా తినే పదార్థాలే గుర్తొస్తాయి, కానీ రాజస్థాన్‌లోని బానోడా బాలాజీ ఆలయంలో నగదునే ప్రసాదంగా ఇవ్వడం వినడానికి వింతగా ఉన్నా, దీని వెనుక ఉన్న ఆర్థిక క్రమశిక్షణ, అపార నమ్మకం ఆసక్తికరంగా ఉంది. భక్తుల మనోభావాలను గౌరవిస్తూనే, వారికి ఒక రకమైన 'దైవిక పెట్టుబడి'ని అందజేస్తున్నట్లుగా ఈ సంప్రదాయం కనిపిస్తోంది. రాజస్థాన్‌లోని చిత్తోడ్‌గఢ్ జిల్లాలో ఉన్న బానోడా బాలాజీ (హనుమాన్) ఆలయం ఇతర పుణ్యక్షేత్రాలకు భిన్నంగా తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇక్కడ భక్తులకు లడ్డూలు, పండ్లు కాకుండా 'డబ్బు'ను ప్రసాద రూపంలో అందించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉంటుందని..


ఆర్థిక నమ్మకం ఈ ఆలయంలో అనుసరించే పద్ధతి ఇలా ఉంటుంది. ఆలయానికి వచ్చే భక్తులు హుండీలో సమర్పించే కానుకల నుంచి కొంత భాగాన్ని పూజారి తిరిగి ఆ భక్తులకే ప్రసాదంగా ఇస్తారు. ఇది ఒక రూపాయి నుంచి వందల వరకు ఎంతైనా ఉండవచ్చు. ఆ ప్రసాదంగా పొందిన డబ్బును భక్తులు తమ పర్సులు లేదా వ్యాపార గల్లా పెట్టెల్లో భద్రంగా దాచుకుంటారు. ఇలా చేయడం వల్ల వ్యాపారంలో లాభాలు వస్తాయని, ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉంటుందని బలంగా విశ్వసిస్తారు.

### మొక్కులు, తిరిగి చెల్లింపులు..

ఈ సంప్రదాయంలో ఒక రకమైన బాధ్యత కూడా దాగి ఉంది. భక్తులు తమ కోరికలు తీరాలని కోరుకుంటూ ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఒకసారి తమ కోరిక నెరవేరిన తర్వాత, లేదంటే వ్యాపారంలో లాభం వచ్చిన తర్వాత.. తాము ప్రసాదంగా పొందిన సొమ్ముకు తమ వంతుగా మరికొంత నగదును జోడించి తిరిగి బాలాజీకి సమర్పిస్తారు. పెరుగుతున్న ప్రాచుర్యం కేవలం రాజస్థాన్ నుంచే కాకుండా మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వస్తుంటారు. హనుమంతుడి ఆశీస్సులతో పాటు లభించే ఈ నాణేలు లేదా నోట్లను తమ విజయానికి పునాదిగా భక్తులు భావిస్తారు. ముఖ్యంగా వ్యాపార వర్గాల్లో ఈ ఆలయానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అప్పుల బాధలు తొలగిపోవడానికి కూడా ఈ ప్రసాదం తోడ్పడుతుందని అక్కడి వారు చెబుతుంటారు.



# ప్రధాని మోడీ సభకు తరలిరండి - ఈర్ల రాజు ముదిరాజ్







**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** రేపు మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్ ఫేరెడ్ గ్రౌండ్లో నిర్వహించే నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుచూ విద్యాసంస్థల పెద్దలకు ఈ ప్రాంత మేధావులకు వివిఐపీ పాసులు ఇచ్చి ఆహ్వానించిన బిరంగుడా డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్. తేదీ 10.05.2026 ఆదివారం రోజు సాయంత్రం 3:00 గంటలకు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు జన సమీకరణ కొరకు బీరంగూడ భారతీయ జనతా పార్టీ డివిజన్ కమిటీ ప్రత్యక సమావేశం ఏర్పాటు చేసుకొని తదనంతర భీరంగూడ డివిజన్ పరిధిలో గల విద్యాసంస్థల యాజమాన్యాలకు ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజ్, అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్,కృష్ణవేణి స్కూల్,ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మరియు ఈ ప్రాంతంలో ఉన్న వివిధ ఆలయ కమిటీల కార్యవర్గం సభ్యులకు మరియు వివిధ కాలనీల రిటైర్డ్ ఉద్యోగులకు ఈ రోజు బిరంగూడ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వీవీఐపీ పాస్ లు ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో లక్షల కోట్ల తో అభివృద్ధి చేయడం జరిగిందని తెలంగాణ ప్రజలకు వివరించడానికి ఇక్కడికి రావడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్ల రూపాయలతో చేసిన పనులను ఓపెనింగ్ చేయడం జరుగుతుంది అని అన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ భద్రత విషయంలో ఎంతో కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఈరోజు ప్రపంచ దేశంలో భారతదేశం ముందుకు వెళ్లే విధంగా ఎన్నెన్నో అభివృద్ధి పనులను నరేంద్ర మోడీ గారు చేయడం జరుగుతుందని అన్నారు మరియు నిస్వార్థంగా నీతిగా నిజాయితీగా సేవలు చేస్తున్నారని కొనియాడారు , ఇలాంటి ప్రత్యక ఆహ్వానాలు పెద్దలకు మేధావులకు ఇచ్చి గౌరవించుకునే ఆనవాయితీ ఒక్క భారతీయ జనతా పార్టీకే ఉంటుందని అన్నారు కావున నరేంద్ర మోడీ గారి బహిరంగ సభకు గౌరవ ప్రదంగా మనమందరామ్ తప్పకుండా కార్యక్రమానికి హాజరై కార్యక్రమంని విజయవంతం చేయగలరని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజి రెడ్డి. మహిళా నాయకురాలు అనూష ఉపాధ్యక్షులు చీమలదారి శ్రీహరి నిమ్మల శ్రీధర్ రెడ్డి యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్,నాయకులు అనిల్.వేణుగోపాల్, విశ్వనాథం,భాస్కర్ ముదిరాజ్,ఎగౌండ,లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మిరియాల రాఘవరావు




**కూకట్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండి రమేష్ ను కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ చైర్మన్ మిరియాల రాఘవరావు , శ్రీరామ్ మూర్తి , దాసరి రంగారావు , లక్ష్మణ్ , తూము పటేల్ , తిలోచన్ , చరణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బండి రమేష్ నాయకత్వంలో కమ్మ కార్పొరేషన్ ద్వారా సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలలో నివసించే షఫీ(29) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మజర్, రెహ్మాన్, శివ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# తెల్లాపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి లను ఘనంగా సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు.సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరువు నియోజకవర్గం, తెల్లాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షుడు శ్రీశైలం చారి,మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రథమ వార్షికోత్సవా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అల్లంపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, విచ్చేసి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ మా విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులందరము తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి కలసి మాకు తెల్లాపూర్ గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము మీ సహకారాలతో మాకు మందిరాన్ని నిర్మించి ఇవ్వాలని కోరగా వెంటనే పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి ఆలయ నిర్మాణం గురించి వివరించగా వెనువెంటనే మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని పిలిపించి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయించడమే కాకుండా ఆలయ నిర్మాణానికి దాతలతో సహా కలిసి నిర్మాణ భాగంలో భాగమయ్యారు, ఆనాటి నుండి ఈరోజు వరకు శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రకరకాలుగా పూజలు అందుకుంటూ భక్తులకు దర్శమిస్తున్నాడు ఈరోజు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గణపతి హోమం,చండీయాగం, స్వామికి అభిషేకాలు అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించాము వందలాది భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని అన్నదాన ప్రసాద వితారణ కార్యక్రమంలో పాల్గొన్నారు సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల సేవలు అత్యంత ప్రశంసనీయమని.. వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ లలిత సోమరెడ్డిని ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శ్రీశైలం చారి, ఉపాధ్యక్షులు భీమా చారి, ప్రకాశం చారి, గోపాల్ చారి, ఆలయ కమిటీ సభ్యులు,విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, యువకులు, విశ్వకర్మ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, దేవేందర్ యాదవ్, లచ్చి రామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సామ్ ట్రస్ట్ చారిటీ మరియు వెల్ఫేర్ జాతీయ అవార్డు కార్యక్రమం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్




యందు సామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక సామాజిక కార్యక్రమం నిర్వహించారు సామ్ ట్రస్ట్ చైర్మన్ ఏక్ అంజుమ్ ఆధ్వర్యంలో చింత ప్రభాకర్ శాసనసభ్యులు సంగారెడ్డి చేతులమీదుగా అవార్డు పంపిణీ చేశారు. మెహందీ డిజైన్ విజేతలు మరియు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది అదే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సాధించిన విద్యార్థులకు కూడా సన్మానించడం నగదు బహుమతులు అందించడం జరిగింది. సామ్ ట్రస్ట్ సదాశివపేట వాళ్లు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయం అని చింత ప్రభాకర్ వారిని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో అక్బర్ హుస్సేన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు కౌన్సిలర్లు సోమశేఖర్, ఫణి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ లతేఫ్ నసీరుద్దీన్ శ్రీహరి,హాజీ తదితరులు పాల్గొన్నారు.

